క్లుప్తంగా

నిమజ్జనానికి ఇబ్బందులు లేకుండా చూడాలి : ఎమ్మెల్యే



అధికారులకు సూచనలు ఇస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి : గణేశ్ నిమజ్జనానికి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పెద్ద చెరువును ఆయన పరిశీలించారు. నిమజ్జన ఏర్పాట్ల పై అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. నిమజ్జనం చేసే ప్రదేశంలో సీసీ రోడ్డు వేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపుకలెక్టర్ భాస్కర్‌రావు, ఉత్సవ సమితి నాయకులు రత్నపురం శ్రీశైలం, సుర్వి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవెజ్ చిస్తీ, పార్టీ పట్టణ కమిటి అధ్యక్షుడు కూర వెంకటేశం, వెంకటేశం, జహంగీర్, ఇరిగేషన్ అధికారులు, మున్సిపల్ అధికారులు, పాల్గొన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి వద్ద రోడ్డు మీదుగా ప్రవహిస్తున్న వరదనీటిని గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నేషనల్‌హైవే పీడీతో ఫోన్‌లో మాట్లాడి రోడ్డును అభివృద్ధి చేయాలని కోరారు. ఆయన వెంట నాయకులు పార్టీ మండల కమిటి అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణా రెడ్డి, నాయకులు వెంకటేశం ఉన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి

అడ్డగూడూరు : పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధాన మంత్రి స్కూల్ రెంజ్ ఆఫ్ ఇండియా నిధుల నుంచి మంజూరైన కంప్యూటర్ ల్యాబ్ భవన నిర్మాణానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సబితా, ఎంపీడీఓ శంకరయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య, ఉంపేద్ర, జీహెచ్ఎం రాజ వర్ధన్ రెడ్డి , డీఈ శివకుమార్ ఏఈ దనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షూ పంపిణీ

గుండాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, సీతారాంపురం, వెల్మజాల, అనంతారం, సుద్దాల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గురువారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న షూ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూదగాని హరిశంకర్, ఎంఈవో మన్నె అగ్గిరాములు, ఎస్ఐ తేజమ్‌రెడ్డి, నాగరాజు, చంద్రశేఖర్, ఉపేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రకళ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి వినతి

మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్‌రెడ్డి, నాయకులు అవినాష్‌రెడ్డి, రఘుపతిరెడ్డి ఉన్నారు.

వైద్యులపై చర్య తీసుకోవాలి



రోగులతో మాట్లాడుతున్న నాయకులు

చౌటుప్పల్ : ప్రభుత్వాస్పత్రిలో రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు పల్లె శేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. రోగులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నిత్యం వందలాది మంది రోగులు వైద్యసేవల కోసం ఆసుపత్రికి వస్తుంటే వైద్యులు మాత్రం రోగులను పట్టుకోకుండానే కేవలం మందులు రాసి పంపిస్తున్నారని ఆరోపించారు. మధ్యాహ్నం వచ్చే రోగులను పట్టించుకోవడం లేదన్నారు. సమయపాలన పాటించడంలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉడుత రామలింగం, కొండూరు వెంకటేశం, రొండి నర్సింహ, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

చౌటుప్పల్ : ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న మహా ధర్నాలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బూరుగు కృష్ణారెడ్డి అన్నారు. గురువారం స్థానిక రంగారెడ్డి స్మారక భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేంలో రాగీరు కిష్టయ్య, గంగదేవి సైదులు, తడక మోహన్, సుదర్శన్, యాదయ్య, అశోక్, మధుకృష్ణ, నందీశ్వర్, దేవేందర్‌రెడ్డి, శ్రీశైలం, వెంకటేష్ పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామంలో ఎమ్మెల్యే మందుల సామేలు సహకారంతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, మాజీ సర్పంచ్ మరిపల్లి యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల భగవంత్, నాయకులు అంతటి వెంకటయ్య, నాయకులు కొసన ఉప్పలయ్య, గంగుమల్లు, గోరయ్య, మహేష్, వహీద్, హన్మయ్య, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

పొంగిన వాగులు.. నిలిచిన రాకపోకలు

ఆలేరు : మండలంలో రెండు రోజులుగా కురిసిన వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పట్టణంలోని పలు చోట్ల చెట్ల కొమ్మలు విరిగిపోవడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. రైల్వేగేట్ చౌరస్తాలో ఆర్‌యూబీ వద్ద బురదమయంగా మారి రాకపోకలకు ఇబ్బంది కలిగింది. ఆలేరు పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. బహదూర్‌పేట్, రత్నాల, ఈదుల వాగులతో పాటు స్కిల్‌నగర్ వద్ద ఉన్న కల్వర్టులు పొంగిపొర్లాయి. పలు మార్గాల్లో అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలు నిలిపివేశారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసీల్దార్ ఆంజనేయులు, సీఐ యాలాద్రి,ఎస్ఐ వినయ్‌లు సిబ్బందితో ఎప్పటికప్పుడు వాగుల వద్ద పరిస్థితిని పరిశీలిస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు.

మోటకొండూర్ : మోటకొండూర్ పెద్ద వాగు, బిక్కేరు వాగు, ఆలేరు పెద్ద వాగు గురువారం పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో అమ్మనబోలు - గొలనుకొండ, మోటకొండూర్ - సికింద్రనగర్ వాగుల వద్ద రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యాయి.

అత్మకూరు(ఎం): మండల పరిధిలోని బిక్కేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. వాగు అవతల గ్రామాల ప్రజల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. మొరిపిరాల వద్ద ద్విచక్ర వాహనదారుడు బిక్కేరు వాగు దాటుతుండగా వరద ఉధృతికి మధ్యలోనే అగిపోయాడు. గ్రామస్తులు గమనించి అతడిని బయటికి తీసుకొచ్చారు.

తుర్కపల్లి : మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని గంధమల్ల చెరువు నిండి అలుగు పోస్తోంది.

యాదగిరిగుట్ట: గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో యాదగిరిగుట్ట పట్టణంలోని గండి చెరువు, తోపుగాని చెరువులు నిండిపోయాయి. గండి చెరువు నుంచి యాదగిరిపల్లి పక్కన ఉన్న కాల్వ ద్వారా వంగపల్లి చెరువులోకి నీటిని తరలిస్తున్నారు. దీంతో యాదగిరిపల్లిలోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ముందు నుంచి ఆలేరు, రాజాపేట వైపు వెళ్లేవాహనాలను రింగ్ రోడ్డు మీదుగా మళ్లించారు. పట్టణ సీఐ భాస్కర్, ట్రాఫిక్ సీఐ కృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. యాదగిరిపల్లి ఎస్సీ కాలనీకి వెళ్లే రోడ్డుకు గండిపడి కోతకు గురైంది. దీంతో ఆ ప్రాంతాన్ని తహసీల్దార్ గణేష్ నాయక్, మున్సిపల్ కమిషనర్ లింగస్వామిలు పరిశీలించి, మరమ్మతులు చేయిస్తున్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : యాదగిరిగుట్ట మండలంలోని చొల్లేరు-మల్లిగూడెం గ్రామాల మధ్య ఉన్న లో లెవల్ వంతెన పై వరద నీరు ప్రవహిస్తోంది. కాగా మల్లాపురం, సైదాపురం, వంగపల్లి గ్రామాల్లోని చెరువులు నిండి అలుగు పోస్తున్నాయి.

బీబీనగర్: మండలంలోని చిన్నేటి వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో బీబీనగర్- గూడూరు జాతీయ రహదారి మార్గంలో బ్రిడ్జిపై నుంచి వరద నీరు వస్తుండడంతో ఇరువైపులా సర్వీస్‌రోడ్లు నీట మునిగాయి. గూడూరు- అన్నంపట్ల మార్గంలోని బ్రిడ్జి నీట మునిగింది. ముగ్దంపల్లి వద్ద కత్వపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో అనాజీపురం- రావిపహాడ్ తండా మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి.

రాజాపేట : గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలోని పలు చెరువులు , కుంటు నిండాయి. జాల, మల్లగూడెం గ్రామాల చెరువులు నిండి అలుగు పోస్తున్నాయి. బేగంపేట, పొట్టిమర్రి వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పొట్టిమర్రి వాగువద్ద ప్రయాణికులు వెళ్లకుండా బారికేడ్లను ఏర్పాటు చేశారు. పొట్టిమర్రి వాగు నుంచి ప్రయాణికులు వెళ్లకుండా పోలీసులు బారికేట్లు ఏర్పాటు చేయడంతో గురువారం బీజేపీ, సీపీఐ ఆధ్వర్యంలో వేర్వేర్వుగా నిరసన వ్యక్తం చేశారు.

బొమ్మలరామారం : తుర్కపల్లి మండలం పల్లెపహడ్ చెరువు నిండి బొమ్మలరామారం మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో గల మల్లారెడ్డి చెరువులోకి భారీగా వరద నీరు చేరుతుంది.మర్యాల-భువనగిరి రోడ్డు కోతకు గురై ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి.

రామన్నపేట : మండలంలో రెండురోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో మునిపంపుల చెరువు అలుగు వద్ద రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు ఎదురయ్యాయి.



యాదగిరిగుట్ట రూరల్: చొల్లేరు-మల్రిగూడెం మధ్య ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు



ఆత్మకూరు(ఎం): కొరటికల్ చెక్‌డ్యామ్ మీదుగా ఉధృతంగా ప్రవహిస్తున్న బిక్కేరు వాగు



ఆలేరు : స్కిల్ నగర్ కల్వర్టును పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



బీబీనగర్ : రామునిగుండ్ల తండా రోడ్డుపై నీటి ప్రవాహం



యాదగిరిగుట్ట : యాదగిరిపల్లి వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు



తుర్కపల్లి : అలుగుపోస్తున్న గంధమల్ల చెరువు



మోటకొండూర్: రోడ్డు పైనుంచి ప్రవహిస్తున్న పెద్ద వాగు



బొమ్మలరామారం : వరద ఉధృతికి ధ్వంసమైన మర్యాల- భువనగిరి రోడ్డు



యాదగిరిగుట్ట : అలుగు పోస్తున్న తోపుగాని చెరువు



రామన్నపేట : మునిపంపుల చెరువు అలుగును దాటుతున్న గీత కార్మికులు



బొమ్మలరామారం : ఖాజీపేట బ్రిడ్జి వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వరద నీరు



రాజాపేట : రోడ్డుపై ఉధృతంగా ప్రవహిస్తున్న పొట్టిమర్రివాగు

సైదాపురం చెరువులో పూజలు



సైదాపురం చెరువులో పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని సైదాపురం గ్రామంలో అలుగు పోస్తున్న చెరువుకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, దుంబాల వెంకట్‌రెడ్డి, శిఖ ఉపేందర్ గౌడ్, గుండ్లపల్లి భరత్ గౌడ్, పల్లెపాటి భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పరిశీలన

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీలోని యాదగిరిపల్లి ఎస్సీ కాలనీకి వెళ్లే రహదారి ఇటీవల కురిసిన వర్షానికి కోతకు గురైంది. గురువారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అధికారులతో కలిసి ఆ రోడ్డును పరిశీలించారు. ఆయన వెంట ఏఎంసీ చైర్‌పర్సన్ చైతన్యరెడ్డి, గుండ్లపల్లి భరత్, ముక్కెర్ల మల్లేష్, బుగ్గ ఆంజనేయులు, బూడిద మధు, బాలకృష్ణ, లింగస్వామి ఉన్నారు.

రోడ్డు నిర్మాణం చేపట్టాలని వినతి

ఆలేరురూరల్ : మండలంలోని గుండ్లెగూడెం - పెంబర్తి వరకు అధ్వానంగా మారిన రోడ్డు కు మరమ్మతులు చేపట్టాలని కోరుతూ గురువారం ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మురళి, గవ్వల నర్సింహులు, జూకంటి పోల్, ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి

వలిగొండ : మండలంలోని ఏదుళ్లగూడెం వద్ద రైల్వే బ్రిడ్జి వద్ద నిలిచిన నీటిని తొలగించి ప్రయాణికుల ఇబ్బందులు తీర్చాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. గురువారం ఏదుళ్లగూడెం రైల్వే లోలెవల్ బ్రిడ్జి వద్ద సీపీఎం నాయకులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బ లింగం, ఏలే కృష్ణ, కొండే నర్సింహా, చేగూరి నగేష్, బొడ్డు శంకర్, భీమరాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

హైలెవల్ బ్రిడ్జిలు నిర్మించాలి

మోత్కూరు : లో లెవల్ వంతెనల వద్ద హైలెవల్ బ్రిడ్జిలు నిర్మించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదరరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మోత్కూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పంటలకు, కూలిన ఇళ్లకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, నాయకులు తాడూరి లక్ష్మినర్సయ్య పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరురూరల్ : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరులో వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చేపట్టనున్న గోదాం నిర్మాణ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. రైతులు తమ ఉత్పత్తులను గిట్టుబాట ధర వచ్చే వరకు నిల్వ చేసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్యమహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి పద్మజ, టిపిసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ మల్లేశం, మాజీ ఎంపీటీసీ ఆరె ప్రశాంత్, వనజారెడ్డి, ఎగ్గిడి శ్రీశైలం, సముద్రాల సత్యం, కట్టెగొమ్ముల సాగర్‌రెడ్డి, ఎజాజ్, బుగ్గ నవీన్, తుంగ కుమార్, పేరపు రాములు, వెంకటేశ్వరరాజు, గందమల్ల అశోక్, విక్రమ్, లోకేష్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలని వినతి



చౌటుప్పల్ రూరల్ : వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

రామన్నపేట : మండలంలోని శోభనాద్రిపురం, కొమ్మాయిగూడెం గ్రామాల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఎం మండల కమిటీ సభ్యుడు ఎండీ రశీద్ అన్నారు. సీపీఎం గ్రామ శాఖల ఆధ్వర్యంలో గురువారం ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై సర్వే నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శులు గోగు లింగస్వామి, శానకొండ వెంకటేశ్వర్లు, ఎర్ర రవిందర్, కాటమయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని చిన్నకొండూరులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం నాయకులు గురువారం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, చింతల సుదర్శన్, యాదగిరి, నందీశ్వర్, జంగయ్య, శ్రీరాములు, మల్లయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని 7వ వార్డు పరిధిలో డ్రైవర్స్ కాలనీలో నెలకొన్న పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నాయకులు గురువారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు, మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం, ముద్దం మధుసూదన్ రెడ్డి, దేశెట్టి సత్యనారయణ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు జన్మదిన వేడుకలను పురస్కరించుకోని పార్టీ నాయకులు కొండల్ ఉపేందర్‌రావు ఆధ్వర్యంలో గురువారం రాయగిరిలోని సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పట్టణకమిటి అధ్యక్షుడు రత్నపురం బాలరాం, మాజీ కౌన్సిలర్ జనగాం కవిత నర్సింహచారి, నాయకులు నీలం రమేష్, పుల్ల శివశంకర్, రామకృష్ణారెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో నివసిస్తున్న నిరుపేద వృద్ధ మహిళ మెండె అండాలు ఇంటి నిర్మాణానికి మన మోత్కూరు వాట్సాప్ గ్రూపు సభ్యులు సేకరించిన రూ.30 500లను గురువారం అందజేశారు. సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదరరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ మాజీ సభ్యులు గనగాని నర్సింహ్మ గౌడ్, దబ్బెటి సోంబాబు, కారుపోతుల వెంకన్న, కె.నర్సిరెడ్డి, నర్సింహ చారి, కోమటి మత్స్యగిరి, పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

వలిగొండ : మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను గురువారం ఎంపీడీఓ జలందర్ రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేక అధికారి సందీప్ రెడ్డి, హౌసింగ్ ఏఈ కిరణ్, బాబు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మించాలి

భువనగిరి: నాగిరెడ్డిపల్లి వద్ద బ్రిడ్జిని నిర్మించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ అన్నారు. గురువారం మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ వద్ద రోడ్డు మీదగా ప్రవహిస్తున్న వరద నీటిని పార్టీ మండల అధ్యక్షులు సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదిరెడ్డి, నాయకులు సురేష్‌గౌడ్, రామకృష్ణ, నర్సింహ్మారావు, అనిల్‌గౌడ్, శ్రీనివాస్, మాణిక్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హై లెవల్‌బ్రిడ్జి నిర్మించాలి

హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్ అన్నారు. మండలంలోని నందనం-నాగిరెడ్డిపల్లి గ్రామాల మధ్యనన రోడ్డు మీదగా ప్రవహిస్తోన్న వరద నీటిని పరిశీలించి అనంతరం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండమడుగు నర్సింహ్మా, దయ్యాల నర్సింహ్మా, పల్లెర్ల అంజయ్యా, ఎదునూరి మల్లేశం, వెంకటేష్, గునుగుంట్ల శ్రీనివాస్, అబ్దుల్లాపురం వెంకటేశం ఉన్నారు.

కొలనుపాక వాగుపై బ్రిడ్జి నిర్మించాలి

ఆలేరురూరల్ : కొలనుపాక వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, మండల అధ్యక్షుడు పూజారి కుమార స్వామి అన్నారు. గురువారం బీజేపీ ఆధ్వర్యంలో వాగును సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బోగ శ్రీనివాస్, తునికి దశరథ, అమరేందర్, వెంకటేష్, బైరి వెంకటేస్, రాజు, సందీప్, శ్రీకాంత్, గిరిబోయిన పరుశరాములు, కొత్తపల్లి శివ పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళి

భువనగిరిటౌన్ : పట్టణంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో గురువారం బషీర్‌బాగ్ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ జహంగీ, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి , దయ్యాల నరసింహ గడ్డం వెంకటేష్ నాయకులు పల్లెర్ల అంజయ్య, ముత్యాలు, వెంకటేష్, మల్లేశం, రాంబాబు పాల్గొన్నారు.

ఆలేరు: ఉమ్మడి ఏపీలో విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని హైదరాబాద్‌లోని బషీర్ బాగ్ వద్ద వామపక్షాలు చేపట్టిన నిరసన కార్యక్రమంలో ప్రాణాలు కోల్పోయిన అమరులకు గురువారం ఆలేరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ , గొట్టిపాముల శ్రీనివాస్, నమిలి స్వామి, గిరబోయిన అంజయ్య, బొడ్డు ఆంజనేయులు పాల్గొన్నారు.

రామన్నపేట : బషీర్‌బాగ్ కాల్పుల్లో మరణించిన అమరులకు గురువారం సీపీఎం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య, నాయకులు కల్లూరి నాగేష్, గన్నెబోయిన విజయభాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, గొరిగె సోములు, వేముల సైదులు, బోగ సహదేవ్, మునుకుంట్ల లెనిన్, శ్రీనివాస్, పల్లె సత్యం పాల్గొన్నారు.

కొలువుదీరిన బొజ్జ గణపయ్యలు



భువనగిరి : కిసాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపయ్య



భువనగిరి : అరుంధతి యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి వద్ద పూజలు చేస్తున్న కలెక్టర్



యాదగిరిగుట : గణపతికి పూజలు చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



భువనగిరి : సర్దార్ సిద్దార్థ యూత్ ఆధ్వర్యంలో సింధూరంతో తయారు చేసిన గణనాథుడు



చౌటుప్పల్‌లో మంగళహారతులతో పూజలు చేస్తున్న మహిళలు



ఆలేరు : మార్కెండేయ కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి వద్ద పూజలు చేస్తున్న మహిళలు



రామన్నపేట : అంబాజీగూడెంలో..



చౌటుప్పల్‌లో మట్టి గణపతికి పూజలు చేస్తున్న దుబ్బటి శేఖర్



మట్టి గణపతికి పూజలు చేస్తున్న చిన్నారి



భూదాన్‌పోచంపల్లి : కనుముకులలో